
క్లుప్తంగా

రంగనాథునికి ప్రత్యేక అలంకరణ



రంగనాథస్వామి

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని ఫరీదుపేటలో శ్రీరంగనాథ స్వామి ఆలయంలో మొదటి ప్రతిష్ఠ మాసోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. రంగనాథస్వామిని పండ్లు, పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శనం చేసుకున్నారు.

యువత రక్తదానం



రక్తదానం చేస్తున్న యువత

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని లయన్స్ బ్లడ్ బ్యాంకు వద్ద ధర్మశాస్త సన్నిధానం ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తనిధి కేంద్రంలో రక్తం కొరత ఉన్న కారణంగా పలువురు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష ఉపాధ్యక్షులు బరాటం సంతోష్, పాలకొండ ప్రశాంత్, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ కొంతం సునీల్, ఉర్లాం శివతేజ, సాయి సంతోష్, సనపల రాజులు, ఎస్.మనీష్ పాల్గొన్నారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



ఎచ్చెర్లలో పోస్టల్ బ్యాలెట్ వేస్తున్న ఉద్యోగులు

ఎచ్చెర్ల క్యాంపస్/శ్రీకాకుళం క్రైమ్: సార్వత్రిక ఎన్నికల్లో మొదటి అంకం శనివారం మొదలైంది. జిల్లాకేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల పోలింగ్ బూత్‌లో పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా తమ ఓటుహక్కును ఉద్యోగస్తులు వినియోగించుకున్నారు. వీరిలో అన్ని శాఖల ప్రభుత్వోద్యోగులున్నారు. అదే విధంగా ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎచ్చెర్ల ఆర్మ్‌డు రిజర్వు పోలీస్ క్వార్టర్సులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ నెల 7 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. జిల్లా ఉపాధి కల్పన అధికారి సుధ, లావేరు తహశీల్దార్ లక్ష్మి పర్యవేక్షించారు.

రీజనల్ కో–ఆర్డినేటర్‌ను కలిసిన మహిళా నేతలు



వై.వి.సుబ్బారెడ్డిని కలిసిన మహిళా నాయకులు

జి.సిగడాం: వైఎస్సార్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని శనివారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గురాన మానస, మండల మహిళా కన్వీనర్ కంది రమాదేవి, సీనియర్ నాయకురాలు, మాజీ సర్పంచ్ నడిమింటి కుమారి మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్సార్ సీపీ ఘన విజయానికి సమష్టిగా పనిచేస్తామన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

గార: మండలంలోని అంపోలు పంచాయతీ లింగాలవలసకు చెందిన వంజల అప్పలసూరి వద్ద శనివారం 40 మద్యం బాటిళ్లను ప్రత్యేక పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈయన టీడీపీ వర్గీయుడని సమాచారం.

చంద్రబాబుతో రాష్ట్రానికి తీరని నష్టం

- పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన సీఎం జగన్
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం అర్బన్: పీఎన్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్ర విభజన సమయంలో హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని కేంద్రం చెప్పినప్పటికీ చంద్రబాబు పెడచెవిన పెట్టి అమరావతి రాజధాని పేరిట రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం నగరంలోని 49వ డివిజన్ పీఎన్ కాలనీలో డివిజన్ ఇన్‌చార్జి గుంట జ్యోతి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టి అధికారం కట్టబెట్టారని, అందుకు తగ్గట్లుగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేసి పేద కుటుంబాలు సంతోషంగా ఉండేలా పాలన చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారన్నారు. 2019 మేనిఫేస్టోలో వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీలను 98.5శాతం అమలు చేసిందన్నారు. రెండోసారి వైఎస్సార్‌సీపీకి అధికారం కట్టబెడితే సంక్షేమ పథకాలు కొనసాగి ప్రజల జీవనప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ప్రతి రంగంలోనూ అవినీతిని నిరోధించారన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో రెండేళ్లు కరోనా మింగేసినా ఉన్న మూడేళ్లలోనే అనేక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. కూటమి మేనిఫేస్టో అంతా బూటకమేనన్నారు. విశాఖ రాజధానిగా వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి గుంట జ్యోతి, వైఎస్సార్ సీపీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నాడ వెంకటరమణారావు, సాధు వైకుంఠరావు, కె.టి.నాయుడు, మెట్ట భట్లు, చిగిలిపల్లి నర్సింహమూర్తి, సీపాన మహేంద్ర, వైఎస్సార్ సీపీ నాయకులు అంధవరపు సూరిబాబు, ఎన్ని ధనుంజయరావు, చౌదరి సతీష్, ఎం.వి.స్వరూప్, సీపాన రామారావు, అంధబాబు కొండబాబు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

గార: వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేశామని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శనివారం గార, నిజామాబాద్, బోరవానిపేట, వమరవల్లి పంచాయతీల్లో ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడారు. సీఎం జగన్, మంత్రి ధర్మాన ప్రసాదరావుల హయాంలో ఈ ఐదేళ్లలో అనేక పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్, ముంజేటి కృష్ణమూర్తి, జల్లు రాజీవ్, ఎంపీటీసీ ఆరంగి రమణమూర్తి, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావును ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఆయన సతీమణి ధర్మాన గజలక్ష్మి కోరారు. కనుగులవానిపేట పంచాయతీ గొల్లపేట, ముక్తంపాలెంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ జెండాలతో యువతుల ఉత్సాహం



గార: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం రూరల్: కనుగులవానిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ధర్మాన సతీమణి గజలక్ష్మి

సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగిద్దాం



పైడిభీమవరంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- చంద్రబాబువి బూటకపు హామీలు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: సీఎం జగన్‌హన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం పైడిభీమవరం పంచాయతీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటికీ వచ్చి వలంటీర్లు పింఛన్లు ఇచ్చేవారని, కూటమి నేతల ఫిర్యాదుల వల్ల ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయిందన్నారు. పొరపాటున టీడీపీ అధికారంలోకి వస్తే వలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తారని, అవ్వాతాతలు పింఛన్ కోసం మండుటెండల్లో పడిగాపులు కాసే రోజులు మళ్లీ వస్తాయని చెప్పారు. ప్రజలకు ఏ పథకం కావాలన్నా, రేషన్ ఇవ్వాలన్నా లబ్ధిదారుల ఇంటికే వస్తోందని, దీనినే కొనసాగించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి లంకలపల్లి ప్రసాద్, మాజీ ఎంపీపీ గొర్లె విజయకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, నాయకులు ఎన్ని ధనుంజయరావు, ఎంపీటీసీలు ఆకుల శ్రీనివాసరావు, మునకాల దుర్గారావు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ, కార్పొరేషన్ డైరెక్టర్లు త పాల్గొన్నారు.

రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి మహిళ సాధికారిత దిశగా అనేక పథకాలు అమలు చేశారని విజయనగరం ఎంపీ సతీమణి బెల్లాన శ్రీదేవి, ఎమ్మెల్యే కిరణ్ సతీమణి గొర్లె పరిమళ, రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజిని అన్నారు. మండలంలోని అల్లివలస, కొవ్వాడ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మైలపల్లి కామరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గురాన మానస, మత్స్యకార నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్



రణస్థలం: కొవ్వాడలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీదేవి, పరిమళ, రజిని

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని దోమాం పంచాయతీ కొంచాలకుర్మయ్యపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గొర్లె కిరణ్‌కుమార్, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బచ్చు నర్సింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: మండలంలోని సంతవురిటిలో సర్పంచ్ బుడారి లక్ష్మణరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పిల్లల శివకుమార్, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావులు వైఎస్సార్ సీపీ తరపున ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందనాల గణపతి, ఇన్‌చార్జి ఇజ్జి గోవిందరావు, బాలబొమ్మ శ్రీనివాసరావు, బాలబొమ్మ లోకేష్, చంద్రరావు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: కొంచాలకుర్మయ్యపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జి.సిగడాం: సంతవురిటిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కూటమి మేనిఫెస్టోతో రాష్ట్రం శ్రీలంకగా మారదా?



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- అచ్చెన్న, కూన, రామన్నలు భయపెడితే ప్రజలు ఓట్లెయ్యరు
- స్వరూప్ పుట్టినరోజు వేడుకలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎన్నికల మేనిఫెస్టో అంటే భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానంగా భావించి హామీలన్నీ నెరవేర్చిన గొప్ప మనసున్న నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.వి.స్వరూప్ పుట్టినరోజు వేడుక పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శిమ్మ రాజశేఖర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ మేనిఫెస్టోలో కొన్నింటిని అవుదాం.. తరువాత చేద్దామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు చెబితే ప్రజలకు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని గెలిచాక విస్మరిస్తే అంతకంటే పాపం మరొకటి ఉండదని చెప్పిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో అనేక అబద్ధపు హామీలివ్వడం గెలిచాక డ్యాష్ బోర్డు నుంచి తీసేయడం పరిపాటిగా మారిందని ధ్వజమెత్తారు. వైఎస్సార్ సీపీ హయాంలో సంక్షేమ పథకాలకు రూ.75 వేలు కోట్లు ఇవ్వలేరని వాదించిన చంద్రబాబు ఇప్పుడు కూటమి(టీడీపీ) మేనిఫెస్టోకు రూ.లక్షా యాభై వేల కోట్లు ఇచ్చినా సరిపోదన్నారు. ఇవి అమలు చేస్తే రాష్ట్రం శ్రీలంకలా మారదా అని ప్రశ్నించారు. టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, కూన రవి, రామ్మోహన్‌నాయుడు లాంటి వారు ఓటర్లను భయపెట్టినంత మాత్రాన ఓటేసే వారు లేరన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.



హాజరైన ప్రజలు

అభివృద్ధి లేదంటే ఎలా..?

ఐదేళ్ల పాలనలో నాలుగు పోర్టులు, ఫిషింగ్‌హార్బర్లు నిర్మించామని, 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ఒక్క పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన జరగలేదని మంత్రి ధర్మాన ధ్వజమెత్తారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు నిర్మించి డబ్బులు దోచుకుంటేనే టీడీపీ, ఎల్లోమీడియా దృష్టిలో అభివృద్ధి అని దుయ్యబట్టారు. పేదల జీవణప్రమాణాలు పెంచాలన్న ఆలోచన వారికి లేదన్నారు. వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటుచేస్తామని స్పష్టం చేశారు. పేరాడ తిలక్‌ను ఎంపీగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, తూర్పుకాపు, కళింగవైశ్య, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, డి.పి.దేవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, సాధు వైకుంఠరావు, రౌతు శంకరరావు, మండవల్లి రవి, ఎన్ని ధనుంజయరావు, గురుగుబెల్లి లోకనాథం, ఊన్న నాగరాజు, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, అంధవరపు రమేష్, నక్క రామరాజు, గంగు శారద, వై.గాయత్రి, సుగుణారెడ్డి, ఆలుగుబెల్లి నాగభూషణరావు, కామేశ్వరి పాల్గొన్నారు.

శభాష్ పోలీస్!



కొత్త దుస్తులు అందజేస్తున్న ఎస్సై గోవిందరావు



సపర్యలు చేయకముందు యాచకుడి దీనావస్థ

రణస్థలం: మురికిబట్టలతో రోడ్డు పక్కన తిరుగుతున్న ఒక యాచకుడి జీవన శైలిలో గుర్తుపట్టలేనంతగా పోలీసులు కొత్త వెలుగులు నింపారు. మండుటెండల్లో అనాథలుగా తిరుగుతున్న యాచకులను గుర్తించి వృద్ధాశ్రమానికి తరలించాలని ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాలను జే.ఆర్.పురం పోలీసులు అమలు చేసి చూపారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యాచకుడికి ఎస్ఐ కె.గోవిందరావు, సిబ్బంది సపర్యలు చేసి స్వచ్ఛంద సేవా సంస్థకు తరలించి స్ఫూర్తిగా నిలిచారు.

గొండుకు ముఖం చాటేసిన గుండ వర్గీయులు

శ్రీకాకుళం: శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొండు శంకర్ శనివారం రాత్రి అరసవల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా స్థానికుల నుంచి స్పందన కరువైంది. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అభ్యర్థిత్వాన్ని అధిష్టానం తిరస్కరించినప్పటి నుంచి అక్కడి ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ విషయాన్ని ముందుగానే గమనించిన గొండు శంకర్ వర్గం శ్రీకాకుళం రూరల్ మండలంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారిని తీసుకుని వచ్చి అరసవల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఓ సందర్భంలో ఆయన వెనకున్న వారు గొడవ జరిగే అవకాశం ఉంటుందని, ర్యాలీ నిలిపివేద్దామని చెప్పారు. శ్రీశైన వీధిలో పర్యటించి వెళ్లిపోదామని చెప్పటంతో అక్కడ కొంతసేపు సభ నిర్వహించి వెనుదిరిగారు. తమకు పనులు ఉన్నాయని చెప్పి గుండ వర్గీయులు ముఖం చాటేశారు.

టీడీపీ ప్రచార తీరుపై మత్స్యకారుల మండిపాటు

శ్రీకాకుళం : శ్రీకాకుళం మున్సిపాలిటీకి గతంలో చైర్‌పర్సన్‌గా వ్యవహరించిన, దివంగత మత్స్యకార నేత దూడ భవానీ శంకర్‌ను కృష్ణాపార్కు సమీపంలో ప్రజల మధ్య కాలువలో వేసి తొక్కేస్తామంటూ దూషించిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు మత్స్యకారులను ఉద్ధరిస్తారని తెలుగుదేశం అభ్యర్థి ప్రచారం చేయడం పట్ల ఆక్షేపణలు వినిపిస్తున్నాయి. టీడీపీ అభ్యర్థి గొండు శంకర్ శనివారం మధ్యాహ్నం పొట్టి శ్రీరాములు మార్కెట్టులోని చేపల బజారులో ప్రచారం నిర్వహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు ఎంతగానో కృషిచేశారని చెప్పడంపై స్థానిక మహిళలు మండిపడ్డారు. అప్పట్లో కాలువ శుభ్రంగా లేదని తమ నాయకుడు దూడ భవానీశంకర్‌ను ప్రజల మధ్య దూషించడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సీఎం జగన్ పాలనలో మత్స్యకార భరోసా, ప్రమాద బీమా మొత్తాన్ని పెంచారని, ఫిష్ ఆంధ్రా వ్యవస్థను తీసుకొచ్చారని చర్చించుకున్నారు.

ఈశ్వరాంబ జయంతి ఉత్సవాలు ప్రారంభం

శ్రీకాకుళం కల్చరల్: సత్యసాయి సేవా సమితి పెద్దమందిరంలో శనివారం సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరాంబ జయంతి వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలవికాస్ చిన్నారులచే నారాయణ సేవ, లిఖిత నామ జపం, సాంస్కృతిక ప్రదర్శనలు, వేదపారాయణలు జరిగాయి. కార్యక్రమంలో మందిర కన్వీనర్ కంబ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నర్తనశాల ప్రదర్శన

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక బాపూజీ కళామందిర్‌లో రంగస్థల కళాకారుల నెలవారీ సాంస్కృతిక విభాగం 295వ నెల కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుపతి సుబ్బరాజు కళాపరిషత్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'నర్తనాశాల' పద్య నాటకం ఆద్యంతం అలరించింది. పాండవుల అరణ్యవాస ముగింపు నుంచి సాగిన ఈ నాటకం చక్కనైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. అంతకుముందు పద్మశ్రీ యడ్ల గోపాలరావు మాట్లాడుతూ ఇటువంటి పద్యనాటక ప్రదర్శనలు ఏర్పాటు చేసి కళారంగాన్ని ప్రోత్సహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బరాజు కళాపరిషత్ అధ్యక్షుడు, కళాతపస్వి కోనేటి సుబ్బరాజును సమాఖ్య సభ్యులు సత్కరించారు. ఇటీవల ఎన్‌టీఆర్ అవార్డు అందుకున్న పౌరాణిక నటులు టేకి వీరభద్రాచారి, నటనలో గౌరవ డాక్టరేట్ పొందిన బొడ్డేపల్లి శ్యామలరావులను సన్మానించారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు చిట్టి వెంకటరావు, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, ప్రభుత్వ న్యాయవాది ఎం.ఎస్.వినయభూషణరావు, లయన్స్ క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, గంటా అప్పలనాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షులు పన్నాల నర్సింహమూర్తి, కార్యదర్శి బి.రామచంద్రదేవ్, పొట్నూరు వెంకటరావు, పైడి సత్యవతి, కె.అప్పారావు, అగతమూడి సింహాచలం, కిల్లాన ఫల్గుణరావు పాల్గొన్నారు.



సుబ్బరాజును సత్కరిస్తున్న సమాఖ్య సభ్యులు, అతిథులు



నాటకంలోని ఓ సన్నివేశం

FORM C-2

(For Political Party to Publish in Website, Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th september, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011)

Name of the Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (Y.S.R.C.P)
Name of Election : APLA, 07-ETCHERLA
Name of State : ANDHRA PRADESH

			Pending Criminal Cases		Details about cases of conviction for criminal offences	
Sl. No.	Name of Candidate	Name of Constituency	Name of Court, case No. & Status of the case (s)	Section(s) of the Acts concerned and brief description of offence (s)	Name of Court & date (s) of order (s)	Description of offence(s) & punishment imposed
1	GORLE KIRAN KUMAR	07 ETCHERLA	JFCM Srikakulam 632/2011	U/S 143, 341, 188 R/W 34 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE
2	GORLE KIRAN KUMAR	07 ETCHERLA	JFCM Srikakulam 636/2011	U/S 447, 379 R/W 34 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE
3	GORLE KIRAN KUMAR	07 ETCHERLA	JFCM Srikakulam 637/2011	U/S 447,427,506 R/W 34 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of Constituency

Sd/- GORLE KIRAN KUMAR
ETCHERLA